శ్రీ

మానవతి చరిత్రము

...నాటకము...



కవి: శ్రీ విక్రమదేవవర్మ

శ్రీ

మానవతీ చరితము

(నాటకము)

కవి :

సాహిత్యసమ్రాట్టు
విద్యాశేఖర
కళాప్రపూర్ణ
మహారాజా
శ్రీ విక్రమదేవవర్మ,
డి. లిట్,
ఆంధ్రవిశ్వవిద్యాలయ
ప్రో ఛాన్సలర్,
జయపుర
సంస్థానాధీశ్వరులు.

మొదటి కూర్పు 1905

రెండవ కూర్పు 1911

మూఁడవ కూర్పు 1943

1908 లో ఎఫ్. ఏ., పరీక్షకు పఠనీయగ్రంథము.

తృతీయసంస్కరణపీఠిక.

స్వీయవిరచితము ను బ్రకటితము నయిన "శ్రీనివాస కళ్యాణము" జనాదరణము ను బడసి యుం బండితుల పొగడ్తను బొందియు నాటకసంఘములచేత నుత్సాహము తోడ నభినయింపంబడుటం గని శ్రీ విక్రమదేవవర్మ మహారాజుగారు "మానవతీచరితము" ను 1904-వ సంవత్సరమున రచియించి, యామఱుసటిసంవత్సరమునఁ బ్రకటించిరి. 1903-వ సంవత్సరమున నీ నాటకము ను జెన్నపుర విశ్వవిద్యాలయము ఎఫ్. ఎ., పరీక్షకుఁ బాఠ్య పుస్తకముగా నిర్ణయించుటవలన 1911-వ సంవత్సరమున నిది పునర్ముద్రిత మయ్యెను. నాఁటినుండియు శ్రీ వారీ గ్రంథమును మరల ముద్రింపకుండుటచేతఁ బ్రతు లలభ్యము లైనవి. పండితులును, నటులును, సాహిత్యాభిలాషులగు నాంధ్రులును దీనిప్రతులను గోరుచుండుట వలన శ్రీవారియనుమతిఁ గొని వారినగరునందున్న పుస్తకాగారమునందు భద్రపఱుపఁబడిన ప్రతిని సేకరించి యీ గ్రంథమును మరల లోకమున కందఁజేయఁగలిగితిని.

"మానవతీచరితము" యొక్క ప్రాశస్త్యమును గని మహామహోపాధ్యాయ కొక్కొండ వేంకటరత్నముపంతులును, శ్రీ తిరుపతి వేంకటకవులును గళాప్రపూర్ణ జయంతి రామయ్యపంతులు బి. ఏ., బి. ఎల్., ను బంపించిన యాశయముల నిందుఁ జేర్చితిని.

ఉత్తమకావ్యములను జదివి విద్యావంతులు తమతమ మనఃప్రవృత్తుల ననుసరించి యానందమును బొందెదరు. అట్టి కావ్యములందుఁ జిత్తరువులను జేర్చుటచేతఁ జిత్రకారుఁ డొక వ్యాఖ్యాతగా నేర్పడి తన నైపుణ్యముచేతఁ బాఠకులహృదయముల నాకర్షించి వానియందుఁ గవికృత వివిధవిచిత్రములకుఁ దావీయక కావ్యముయొక్క విలువను దగ్గించునని కొందఱిమతము. కాని-సామాన్య పాఠకులకంటెఁ జిత్రకారు లూహింపఁగలుగు వైచిత్ర్యములు వేఱుగా నుండును. కనుకఁ గవితాకళ కంగముగఁ జిత్రకళను జేర్చినచోఁ గావ్యములు సుసుందరములును జనరంజనములు నగునని నమ్మి నేను నాకుఁ దోఁచినటులు చిత్రములను వ్రాసి యిందుఁ బ్రకటించితిని. "లోకోభిన్నరుచిః."

జయపురము,
విజయదశమి, ౧౯౨౨. }

తలిసెట్టి రామారావు.

ద్వితీయసంస్కరణపీఠిక.

ఈ నాటకము 1903-వ సం॥ ప్రథమ శాస్త్రపరీక్షకుఁ పఠనీయము గా నిర్ణయింపంబడుటవలనను జనసమాదరణముం గాంచుటవలన నిపుడు ద్వితీయసంస్కరణము వెలువడుట తటస్థించెను. ఇందు ప్రథమసంస్కరణమందలి ప్రమాదజనితదోషంబులు సంస్కరింపంబడుట యే కాక, శ్రోతృజనశ్రోత్రరంజనము కొఱకుఁ బాత్రోచితము గా నెనిమిదిపాటలు పాత్తంపుందుదిం జేర్పంబడెను. పాటలను నాటకమున నెక్కడ నుపయోగింపవలయునో తెలియుటకుఁ బువ్వులతో నాంగ్లేయాంకములు వేయంబడి యున్నవి.

ఇది యును మొదటిసంస్కరణమువలె జనసమాదరణముం గాంచుం గాత!

విశాఖపట్టణము,
10—6—11.

విబుధవిధేయుండు,
శ్రీ విక్రమదేవవర్మ.

ప్రథమసంస్కరణపీఠిక.

ఏతచ్చరిత్ర మాంధ్రులకు నూతన మైనది కాదు. కాన దాని నిట విస్తరించి వ్రాయు టనావశ్యకము.

ఈ నాటకరచనలో నే నొందినపరిశ్రమమును బాఠకోత్తములు గ్రహించి, నా తప్పులను మన్నింతురు గాక! ఇప్పొత్తము 1904-వ సం॥ జూను తే 25 దీకి ముగిసెను.

విశాఖపట్టణము,
1—8—05.

విబుధవిధేయుఁడు,
శ్రీ విక్రమదేవవర్మ.

పండితాశయములు.

రాజమహేంద్రవరము దొరతనమువారికాలేజిలోఁ
బ్రధానపండితులగు బ్రహ్మశ్రీ, మ-రా-రా-శ్రీ,
మహామహోపాధ్యాయ కొక్కొండ
వేంకటరత్నము పంతులుగారు:—

“రత్నావళి.

శ్రీనివాసకల్యాణకర్త యీకృతిఁ
 జేసినకవి వినుతుఁడు గా!
మానవతీచరిత మీయది విషయము మఱి
 మాన్యం బని యన వలె నే?
మానసీమపద వాక్యరసోచిత
 మహితరచన మిది రూపక మ్మా,
గానఁ గాన నగు సుకృతుల కే యని
 కాంతు రనిమిషత ఘనరసికుల్.

రత్నావళి.

మానవతిం జెలువుం దలపడువార్ కో
మలిజంగంబుల వలెం జెడుదుర్;
మానవతీపాకరసాసక్తులు
మనెదరు భీమన సోమన నా;
మానవతీశుండు గోపాలుం డన
న్మహితుండు రసికుండు ముద మొందుఙ్;
మానవతికృతి యు మాధవకృపచే
మహి మహితమగు చనముం గాంచున్.

రత్నావళి.

శ్రీవిక్రమదేవవర్మరచిత
శ్రీమానవతీనాటకముఙ్
ధీవిలసిల్లం గొ - వేంకటరత్నము
ధృతిం గని రత్నావళు లొసంగెఙ్;
శ్రీవరభక్తిని నాయకమణి గను
జెలంగుటం గృతికర్తకుం గృతికిఙ్
భావిత మైన ససారం బని నూ
ల్పగిది నిది యు భావ్యము గా దే!"

కింకవీంద్రఘటాపంచాననవిద్వత్కవిబాలకళానిధి
బాలసరస్వతీశతావధాని బ్రహ్మశ్రీ, తిరుపతి
వేంకటేశ్వరకవీశ్వరులు:—

"క. మీానిర్మిత మగునూతన
మానవతీచరిత మొక్కమాఱు చదువ మా
వీనుల కమృతపిపాస న
వీనకృతుల నైత ముద్భవించెఁ గవీంద్రా!

ఉ. మాన వతీతకర్మములు
మంచిపతివ్రత కేని, జిత్ర భూ
మానవతీవ్ర వేదనల
మ్రందుదు రాత్మఁ డె మ్రందుఁ గావునన్
మానవతీమతల్లి తన
మానముఁ దా విడ రా ద టంచు మీా
మానవతీచరిత్ర నయ
మార్గముఁ దెల్పుచు నుండె స్త్రీలకున్.

చ. పదములసొంపుఁ గన్న మృదు
భావము విన్న రసజ్ఞమాధురీ
సదనము లైనపద్యముల
సొంపసి యారసి చూచినన్ రసా

స్పదము గ గద్యలో సులభ
శైలిని వ్రాసినవాక్యము ల్పతిం
పఁ దనివి తీరు నే? కవికి
మానవతీచరితంబులోపలన్.

గీ. కల్పనాకౌశలంబు నంకములపొందు
బడి యు నద్యతనాంధ్రరూపకము లాఁడి
చూపువారికిఁ దగి యుండెఁ జుమి భవద్వి
రచితమానవతీచరిత్రమున సుకవి!

గీ. వరుస నిట్లు మనోహరఫణితు లొలుక
నాటకంబులు మంచివి తేటతెలుఁగు
నం దొనర్చుచు వర్ధిల్లు మయ్య! రచిత
దివ్యకవికర్మ! విక్రమదేవవర్మ!"

గంజాముజిల్లా రస్సెల్కొండలో డి॥ కలక్టరుగా నున్న
బ్రహ్మశ్రీ, మ-రా-రా-శ్రీ, జయంతి రామయ్య
పంతులు, బి. ఏ., బి. ఎల్. గారు:—

"......విద్వత్కవు లగుతమచే రచింపఁ బడిన
గ్రంథము సలక్షణ మని వేఱె చెప్ప నక్కఱలేదు కదా!

‘మ్రదిమ’ ‘కజము’ ‘రాత్రీనుఁడు’ మొద లగుప్రౌఢ ప్రయోగము లచ్చ టచ్చట నున్నను మొత్తముమీఁద శైలి మిక్కిలిసుగమము గా నున్నది......నాటకములో ముఖ్యవర్ణనాంశము పాతివ్రత్యమహిమ. అది బాగుగా వర్ణింపఁ బడినది. మానవతి దృఢపతివ్రత యే కాక, తన వ్రతమును గాపాడుకొను శక్తి కూడఁ గలిగి యున్నది. ఈ రెండు కలిసినం గదా మహిమ హెచ్చుగును?...."

ఈనాటకమునందలి పాత్రములు

పురుషులు.

మాధవవర్మ—కళింగదేశాధిపతి.

గోపాలవర్మ—మాధవవర్మపుత్త్రుఁడు, కథానాయకుండు.

కేశవవర్మ—కర్ణాటకదేశాధిపతి.

మానవర్మ—మానవతిపురుషాకృతి.

గుణనిధి—మాధవవర్మమంత్రి.

శ్రుతధృతి—కేశవవర్మమంత్రి.

రామభద్రుఁడు—కళింగాధిపతిప్రతీహారుఁడు.

శూరసేనుఁడు—కర్ణాటకాధిపతిప్రతీహారుఁడు.

వీరసేనుఁడు— ,, భటుఁడు.

వినోదుఁడు—విదూషకుండు.

నరసింహశాస్త్రి
పద్మనాభశర్మ } —కళింగదేశస్థబ్రాహ్మణులు.

మహాదేవయ్య—రామేశ్వరస్థబ్రాహ్మణుఁడు.

శంకరగుప్తుఁడు—కనకపురియందలి వర్తకుండు.

ముద్దుసామి—శంకరగుప్తుని సేవకుండు.

గౌరీపతి—కనకపురియందలి యోగజంగము.

భీమన్న
సోమన్న } —దొంగలు.

సూత్రధారుఁడు—నాటకాధ్యక్షుఁడు.

కొందఱుసభ్యులు ను గొందఱు భటులు ను.

స్త్రీలు.

గుణవతీదేవి—కేశవవర్మ పత్ని.

మానవతి—కేశవవర్మ పుత్త్రిక, కథానాయిక.

ఇందుమతి
చారుమతి } —మానవతీసఖులు.

నటి—సూత్రధారుని ప్రియురాలు.





ప్రస్తావన.

నాంది.

శ్రీరాధాననకంజమోదితమనో
  భృంగుండు గోపాలుఁ డా
భీరీమానవతీపటాళిహరుఁ డా
  భీలాఘునాశుండు శ్రీ
గౌరీనాథవిధాతృముఖ్యసురసం
  ఘస్తవ్యుఁ డబ్జాళుగా
శౌరుండాద్యుఁడుగుప్తవిశ్వుఁడు మిము
  న్నాచుంగృపన్నిచ్చలున్.

ఉ. గాత్రజితాతసీసుముఁడు
కాంచననేత్రుఁడు పూతచిత్రచా
రిత్రుఁడు నారదాదిముని
బృందహృదంబుజమందిరుండు లో
కత్రయపాలకుండు శ్రిత
కల్పకగుండు విశాఖపూర్జగ
న్మిత్రసమాజసభ్యులను
మిక్కిలిమక్కువతోడఁ బ్రోచుతన్.

(నాంద్యంతమున)

సూత్రధారుఁడు—(తెరవంకఁ జూచి) వెలఁదీ! వీలయి నచో నీవొకసారి యిటు రమ్ము.

నటి—[ప్రవేశించి] I * ఇదిగో వచ్చితిని. నే నిప్పు డేయాదే శంబును బాలింప వలెనో యానతిచ్చెదరు గాక!

సూత్ర—సుందరీ! చూడవా? మనము ప్రయోగించు నాటకమును జూడ నీసభాస్తారులు వేడుక గలవారలు.

నటి—ఏకవివిరచిత మగు నేచరితమును బ్రయోగింపఁ మీరు నిశ్చయించితిరి?

సూత్ర—"మానవతీచరితము" ను; తత్కవి:—

ఆ. వె. శ్రీపతిపదపద్మసేవారతుఁడు భర
ద్వాజమౌనిగోత్రవర్ధనుండు
కృష్ణచంద్రదేవనృపవరపుత్త్రుండు
విక్రమేశవర్మ విబుధహితుఁడు.

నటి—అది మిక్కిలిచక్కనినాటకము. దాని నిప్పుడిచ్చటఁ బ్రయోగింప నొప్పును. కాని, ముస్ముందు నేఁ జేయున దేమి?

సూత్ర—సరసమానసతోషణం బగునీవసంతసమయమును వర్ణించి, వీరికిఁ గర్ణరంజనముఁ జేయుటకంటె వేఱేమున్నది!

నటి—చిత్తము. (అని పాడును.)

2 * రత్నావళి.

అళులులతాంతమధురమధుపానము
హాయిగఁ జేసి మదించె; లతా
వళి నగవరయుత యై తనరారెను
స్వాధీనపతిక పగిది నహా!
యిలాజాతములు కిసలయములతో
నింపుగఁ గనుఁగొన నయ్యెను; గో

కిలములు శ్రుతిహితముగఁ బాడఁ దొడం
గెను జాతకిసలములఁ దినుచున్.

సూత్ర—(చింత నభినయించును.)

నటి—ఆర్యపుత్రా! మీరు వగఁగొని యున్నట్లు మీ మొగము చెప్పక చెప్పు చున్నది. కారణ మేమి? నాగానము సరసముగా లేదా?

సూత్ర—ఈసభ్యులను జిత్తరువులకరణిం జేయఁ గలిగిన నీగానము లెస్సగా లేకుండు టెట్లు?

నటి—అట్లయిన నీక నే కారణమున?

సూత్ర—


చ. మన మిపు డీసభాసదుల
మానవతీచరిత ప్రయోగసా
ధనమునఁ దన్పఁజాలుదు మె
తద్దయునంచుఁ దలంతుదు న్మదిం
దనయుని కింకఁ బెండిలి యొ
నర్చి ముదాంబుధి నోలలాడఁ జా
ల నయితి నంచుఁ గుందెడుని
లాపతి మాధవుమాడ్కి భామినీ!

నటి—ఆర్యపుత్త్రా! మీరు నటాగ్రగణ్యులరు; వీర లన్నవో గుణ గ్రహణపారీణులు. కావునఁ జింతింపం బని లేదు.

సూత్ర—అట్లయిన ననంతరకృత్యములకై మనము వెళ్లుదము. రమ్ము.

(అని నిష్క్రమింతురు.)

ఇది ప్రస్తావన.



మాన—కాంత తనమానమును దానె కాచుకొనఁగ। వలెను గాక పరులు గావఁగలరె యెందు?

గీ. పరిణయోత్సవ మైనతర్వాత నాదు
  తనయు యువరాజుగాఁ జేసి ధరణిభరము
 గొంత యతనిపై మోపి విశ్రాంతి నొందఁ
  దలఁచి యున్నాఁడ నామదిఁ దథ్యమిద్ది.

గుణ—ఏలిక యాలోచించినది మిక్కిలి చక్కగానున్నది. యువరాజుగారు విద్యాయౌవనజ్ఞానసంపన్నులు. ఇఁక నాలస్యమేల? ఆజ్ఞ నొసంగినచోఁ దత్ప్రయత్నము శీఘ్రముగా నొనర్చెదను.

మాధ—(కొంచె మాలోచించి) మంత్రీ! ప్రతీహారుని బంపించి, చిరంజీవి నిక్కడ కిప్పుడు రప్పింపుము.

గుణ—రామభద్రా! రామభద్రా!

రామ—[ప్రవేశించి] ఏమి యానతి?

గుణ—నీ వేగి యువరాజు, గోపాలవర్మగారి, నిటకుం బిలుచుకొని రమ్ము.

రామ—చిత్తము. [అని వెళ్లి, గోపాలవర్మతోఁ బ్రవేశించును.]

గోపా—[ప్రవేశించి] నాయనగారూ! నమస్కారము. (అని మ్రొక్కును.)



ప్రథమాంకము.

దృశ్యము - కళింగరాజభవనము.

[మాధవవర్మమహారాజును గుణనిధిమంత్రియుం
గూర్చుండి ప్రవేశింతురు.]

మాధ—మంత్రీ, గుణనిధీ!

ఆ. వె. సుతునిపరిణయంబు సొంపుగాఁ గావించి
కనుల కఱవు దీఱఁ గాంచి ముదముఁ
జెంద నైతిననెడుచింతాలతిక నాఁడు
మనమునందు నల్లుకొనియె సకట!

అదియునుం గాక,

మాధ—సుఖీభవ. నాయనా! ఇక్కడఁ గూర్చుండుము.
(అని తనప్రక్క నున్నపీఠముపైఁ గూర్చుండం జేయును.)

గోపా—నన్నుం బిలిపించిన హేతువు నానతిత్తురు గాక!

మాధ—ఆలకింపుము:—

క. నందనులకుఁ దలిదండ్రు లె
పొందుగఁ బరిణయమును సలుపుట విధి యయినన్
నందనులసమ్మతిం దగఁ
బొంది యొనర్చిన వివాహము సుఖాస్పద మౌ.

కనుక నీయనుమతిం గైకొని నీకుం బెండిలిఁ గావించి మన్నయనోత్సవంబు నొందంగోరువాఁడను.

గోపా—నాయనగారూ! వివాహ మాడ నాకు నిచ్ఛ లేదు. కాన మీరు తత్ప్రయత్నమును మానుదురు గాక!

మాధ—నాయనా! విద్యాబుద్ధులు గలనీ కీయుద్దేశ మేల కలిగెను?

గోపా—బాగుగా నాలోచింపఁ గాఁ బెండ్లియంతటి వంత గలిగించునది వే ఱొండు లేదు. ఏల యనః—

ఆ. వె. వ్యసనాళిజనన హేతుభూతంబు సం
సారజలధిపతనకారణంబు
విత్తహానికరము విగళితస్వైరము
ప్రచురదుఃఖదంబు పరిణయంబు.

మాధ—(నవ్వి) రాచపట్టివగునీ కిట్టిబుద్ధి పుట్టె నెట్లు? నాయనా! లెస్స గా వినుము:—

చ. అతులసుఖప్రదంబు, పురు
షార్థచతుష్టయసాధకంబు, సం
తతిలతికాలవాలము, బు
ధస్తవనీయము, భోగమోదసం
యుతము, పితౄణమోచనక
రోన్నతసాధన మావివాహముల్
యతిపతులట్లు నీవు విడ
నాడఁ దలంచుట యుక్తమా? సుతా!

తనయా! సన్న్యాసులధర్మము మన కేల? మనకు ధన హీనత ఘనమగు నిరోధమా?

గుణ—యువరాజా! మహారాజుగారియుక్తులు యుక్తియుక్తములు; మఱి పాలనీయములు.

క. పరధర్మమధిక మయినం
బురుషుం డాత్మీయధర్మము విడిచి దానిన్

బరఁగఁగ నవలంబించుట
దురితజనక మనుచుఁ జెప్పుదురు బుధు లనఘా!

గోపా—మంత్రివర్యా! మీపలుకులు న్యాయసంగతము లైన వె. కాని, పరిణయముం జేసికొని, పడ రానిపాట్లు పడఁ జాలను. ధర్మవిరుద్ధమయినను గానిండు.

గుణ—పరిణయమువలనఁ గష్టము లేల కలుగును?

గోపా—సతీసహవాస మాత్రమున.

గుణ—యువరాజా! చెలులచెలిమి మీవంటిమతిమంతుల కెట్లు ముప్పుఁ జేయఁగలదు?

గోపా—నే నననెంతవాఁడను? వనితలచేత నెందఱు మహనీయులుఁ వంచింపఁ బడ లేదు?

రత్నావళి

తలిరుఁబోఁడి మేనకచేఁ గుశికా
త్మజుఁడు వంచితుఁడు గాలేదా?
కలికి కైకబోధనచేఁ గొమరులఁ
గానకు దశరథుఁ డంపెఁ గదా!
యలశూర్పణఖావచనమువలన ద
శాస్యుఁడు స్వకులముతోఁ జచ్చెన్!
గులుకులాఁడి చిత్రాంగిపలుకు విని
కొడుకును భూపుఁడు దండించెన్!

మాధ—నాయనా! అ ట్లొంచఁ జీనదు. బాగుగా నారసి చూడుము.

సీ. హరిహరబ్రహ్మల కంబ రైు చెలఁగిన
యనసూయ యిట్టిది యనఁ దరంబె?
ముగురుశక్తుల మించుసుగుణంబులు గలలో
పాముద్రమహిమంబుఁ బలుక నగునె?
మగణ మొందినసాథుఁ జిరజీవిఁ జేసిన
సావిత్రి వినుతింప శక్య మౌనె?
సురల మాని నలభూవరు నె వరించిన
దమయంతిచరితంబుఁ దలఁప వశ మె?
మఱి యరుంధతి మొద లైనమానవతుల
యమలచారిత్రములఁ గొనియాడఁ గలమె?
నిందితల మాత్ర మెన్నుట నియతి యగునె?
పురుషు లందఱు సుకృతులా? వరకుమార!

గోపా—లోకమున సుగుణవతులే లేరని నే ననను. కాని నూటికిఁ దొంబదితొమ్మిదిమంది దుర్గుణవతులే యని నమ్ముదును. నాయనగారూ! వనితలవర్తనం బజునికైన నభేద్యంబు!

గీ. భీకరహరిదంతంబులఁ బెఱుకఁ గలము,
త్రాఁచును మెడహారంబు గాఁ దాల్పఁ గలము,
సమదకరితోడ సమరంబు సలుపఁ గలము,
చేడెజాడలు మాత్రము చూడ లేము.

గుణ—నృపనందనా! మానసమున లేనిపోనియనుమానములనుంచుకొని, యీశ్వరోద్దేశ మగువివాహమును మానఁదగదు.

క. గురుసంసృతిశకటము స్త్రీ
పురుషు లనెడుచక్రయుగ్మముఁ గలిగి చను; నం
దరి యొక్కటి లేకుండినఁ
జరియింపఁ గఁ గలదె యద్ది? సజ్జన వినుతా!

కావున మీరు సర్వవిధంబుల వివాహంబునకు సమ్మతింప వలెను.

పా—అమాత్యశేఖరా!

క. శుకభృగుపతిజడభరతస
నకగాంగేయాదులు పరిణయము నధికదుః
ఖకర మని మాన లేదా?
యొకఁడను నే మానఁ గానె యుర్వికి లోటా?

నేఁ బెండిలి మానినమాత్రాన విస్తృతం బగునీవిశ్వంబున కెట్టి లోపంబును గలుగదు. కనుక నిష్కారణ

ము గా వనితలవలలలో నన్నుం జిక్కం జేయఁ జూడఁ జనదు.

మాధ—నాయనా! నీపేర్కొనిన మొదటిసలుగురునుబుషు లేకదా. నే నాదిం జెప్ప లేదా "సన్యాసులధర్మము మన కేల" యని? ఇఁక నైదవవాఁ డన్ననో పితృభక్తిచేత బ్రహ్మచర్యము నవలంబించెను. కావున మతిమంతుండ వగునీవు నామాటం బాటించి గృహస్థుండ వగుము.

గోపా—నాయనగారూ! భవత్పాదారవిందంబులందు నాకుమాత్రము భక్తిలేదా? నే నింత గా విన్నవించు చుండుట దురంతచింత ననుభవింపలేకయె. జాలి మాలి నన్నుదుఃఖాబ్ధిని ద్రోయఁ బూనుట మీకు న్యాయమా?

మాధ—(జనాంతికముగా) మంత్రీ! పడఁతులనడతలం దుం గడు సంశయించి, చిరంజీవి వివాహము నొల్లక యున్న వాఁడు సుమ్ము.

గుణ—(జనాంతికముగా) ఔను. దేవరయె యాసందే హంబును దీర్పవలెను.

మాధ—(ప్రకాశము గా) నాయనా! నీ యనుమానము నిఁక మానుము. ఉద్వాహంబున కొప్పు కొనుము. చక్కగాఁ బరిశీలించి మంచి కులశీలములు గలరాజ



గోపా— భీకరహరిదంతంబులఁ బెరుకఁ గలము, త్రాఁచును మెడహారంబుగాఁ దాల్పఁగలము
సమదకరితోడ సమరంబు సలుపఁ గలము, చేడె జాడలు మాత్రము చూడ లేము.

కన్యను దెత్తుము. పుణ్యచరితులదుహిత సుచరితయై యుండుం గదా!

క. ఘనకులమున నుత్తమగుణ
జనియింపక యధమచరిత జన్మించునె? కాం
చనఖనియందు నిజం బగు
కనకము గాకుండ నినుము గలుగునె? తనయా!

గోపా—మీ రట్లు సెల వీయం జనదు. బాగుగా నాలో
చింపుఁడు.

గీ. పూతకులమునఁ గుజనాళి పుట్ట వచ్చుఁ
గలశవారాశి గరళంబు గలిగినట్లు;
దుష్టకులమున సుజనాళి దోఁప వచ్చు
బురదయందుఁ దామరసంబు వొడముసట్లు.

కాఁబట్టి తలిదండ్రులను బట్టి పట్టి యిట్టి దనం జాలము. నాయనగారూ! పెక్కుపలుకు లేల? నేను మీయాజ్ఞకు బద్ధుండను.

కాని—

మాధ—నాయనా! సంశయింపకుము. నీమనోఽభీష్టము నెఱింగింపుము.

గోపా—నేను స్వయముగాఁ గన్యాగుణములం బరి
ణీంచినం గాని. పరిణయంబుం జేసికొనను.

గుణ—(నృపునితో జనాంతికముగా) దాని కేలినవారు
సమ్మతింప వచ్చును.

మాధ—నాయనా! నీవు వివాహంబుఁ జేసికొనినం
జాలును. కడమదే దెట్లయినను గా వచ్చును. కన్యా
న్వేషణముకొఱకు తగుబలంబుతో బయలు వెడలుము.

గోపా—నాయనగారూ! నాకు సైన్య మక్కఱ లేదు.
హయవాహన మాత్రుండనై పయనముం జేసెదను.

మాధ—నీయిచ్ఛ వచ్చునట్లు చేయ వచ్చును. నీవు వివే
కివి గదా.

గుణ—మంచిదినమున నిర్గమించుట యుక్తము. మహా
రాజా! ఇది తఱియగుటవలన సభ నలంకరింప విచ్చే
యుఁడు.

మాధ—అట్లగుం గాక!

(అని యందఱు నిష్క్రమింతురు.)

దృశ్యము - రాజమందిరప్రాంగణము.

[ప్రయాణోచితవేషంబులో గోపాలవర్మ
ప్రవేశించును.]

గోపా—(తనలో) సుగుణవతి యగునొకరాజకన్యను నెమకి వివాహంబుఁ జేసికొనుటకు నాకు నాయనగారు సెల విచ్చిరి గదా. దానికై పుణ్యభూమి యగు నార్యావర్తంబున కిప్పు డేగెదను. అచ్చోట లభింప నిచోఁ బిమ్మట దక్షిణాపథంబునకు వెళ్లవచ్చును. ఈప్సితఫలప్రదుండును మంగళాకరుండు నగువాసు దేవుం దలంచి పయన మగుట శ్రేయస్కరము.

కవిరాజవిరాజితము.

అజగిరిశాదిసురాళికిరీటరు
  చాధికరాజితపాదనఖా!
వ్రజవనితాననపంకజభాస్కర!
  పాండునృపాలకసూనుసఖా!
కజదళలోచన! కాంచనచేల! జ
  గత్పరిపాల! మునీశనుతా!
గజపతిరక్షక! కామితసర్వసు
  ఖప్రద! మాధవ నందసుతా!

సర్వయమకకందము.

అరిదరకర! భూధర భూ
వర! మిత్త్రానందసౌఖ్యవర్ధన! యఘుహా!
యరిదరకర! భూధరభూ
వరమిత్త్రా! నందసౌఖ్యవర్ధన! యఘుహా!

షోడశదళపద్మబంధము.

ప్రమాణికావృత్తము.

పరాత్పరా! దరాపరా!
మురాసురారి! రాఘ్వరా!
చరాచరాకరా! నరా!
సురాపరా! స్మరాదరా!

3* (అని నిష్క్రమించును.)

దృశ్యము - మార్గమధ్యము.

[ఒక దిక్కునుండి నరసింహశాస్త్రియు వేఱొకదిక్కు నుండి పద్మనాభశర్మయుఁ బ్రవేశింతురు.]

పద్మ—ఓహో! నరసింహశాస్త్రి గారూ! నమోనమః.

నర—వేదోక్తం పరిపూర్ణ మాయుష్య మస్తు. ఏమోయి, పద్మనాభ శర్మా! నీవా? ఎక్కడనుండి వచ్చుచున్న

వాఁడవు? నీ వెవరికిం జెప్పక యెక్కడి కేగితివి! మీ వారు నిన్ను వెతకి వెతకి వేసారిరి!

పద్మ—చిన్నతనమున నేను గాశికి వెల్లి చదువుకొనుట మీ రెఱుంగరా? అప్పు డటువైపున నున్న దివ్య దేశములను దర్శించితిని. ఇంటికి వచ్చిన పిమ్మట దక్షిణా పథమున కేగ నెన్నిసారులు ప్రయత్నించిన ను మజ్జన నీజనకులు నన్నుఁ బోనిచ్చినవారు కారు. కావున నెవరికిం దెలియకుండ బయలుదేఱి రామేశ్వరాది దివ్యస్థలము లను సేవించి, యిప్పు డింటి కేగు చున్న వాఁడను.

నర—మంచిపనిఁ జేసితివి.

ఆ. వె. బావిలోనికప్పవడువునఁ బూరుషుం
డింట నెల్లకాల ముంట కంటె
వివిధదేశములకు వెల్లి వింతలఁ జూచి
విజ్ఞుఁ డగుట మేలు పృథ్వి యందు.

పద్మ—శాస్త్రిగారూ! మీ రెటు వెళ్లు చున్నవారు?

నర—మాధవవర్మ మహారాజుగారి యాజ్ఞ గొని, శ్రీరంగ మునఁ గా నున్న పండితసభకు.

పద్మ—మనవారందఱు సు క్షేమము గా నున్నవారా? వింతలు గలవా?

నర—అందఱు ను సుఖము గా నున్న వారలు. తగిన కన్య కొఱకు యువరాజు, గోపాలవర్మ గా, రుత్తర దేశంబుల కేగి యున్న వారు.

పద్మ—యువరాజుగా రే వెళ్లి యున్న వారా?

నర—ఔను. ఆయనమాత్ర మె. "స్వయము గాఁ గన్యా గుణములం బరీక్షించినం గాని పరిణయముం జేసికొన" నని యాతని శపథము.

పద్మ—శపథము సేయుట సుకరము; అంతఃపురంబులలో నున్న కన్నెలగుణంబులం బరీక్షించుట మాత్రము దుష్కరము.

నర—అజ్ఞునకు దుష్కరము; కాని విజ్ఞునకుఁ గాదు.

క. అణుతుల్యావస్తుజాలం
బణుదర్శనివలనఁ గంటి కగపడు పగిదిన్
గుణములు నిష్పాక్షికసుని
పుణబుద్ధిబలంబువలన స్ఫుటముగఁ దెలియున్.

పద్మ— పో నిండు. మన యువరాజుగారితోఁ ధమ సుతలు సంభాషించుటకు రాజులు సమ్మతించెదరా?

నర—"సమ్మతించెదరా?" యనెద వేమి? "సమ్మతించిరి; మఱి సమ్మతించు చున్న వా" రనుము.

పద్మ—ఎంతవింత!! సమ్మతింపఁ గారణ మేమి?

నర—కారణమా? యువరాజుగారి విద్యాసద్వంశవయో రూపసమృద్ధత్వ మె. అతనిం గనిన కన్యాజనకు లాతం డెట్టు లేని దమ కల్లుం డయినం జాలు నని ముస్ముందుగా నతనికిం దమతనయలఁ జూప నీయకొను చున్న వారలు.

పద్మ—యువరాజుగా రేయేకన్యలం గనిరో యాయా స్థలములం దే మేమి జరిగెనో మీ రెఱుంగుదురా?

నర—కొన్నింటిని మాత్రము విని యున్నవాఁడను.

పద్మ—వానిని సెల విండు. విన నాకు వేడుక వొడము చున్నది.

నర—అట్లయిన న్వినుము.



ఆయన కాశి కేగ నక్కడి యొకిమిాఁ డాతని కళ్యా దరముతోఁ దనసుతం జూప నాతఁ డామెం గని ప్రసంగవశంబున:—

గీ. "చేడె! నీదుమానంబుఁ గాఁపాడువారు
జగతి నెవరు వచింపు సంశయము విడిచి"

యని యడుగ నమ్ముద్దరాలు:—

"అరయ నామానమును గాచునట్టివారు
నాదుతలిదండ్రులే సుమ్ము నవరఘుపాంక!"

యన నాతఁ డావీడు విడిచి చనెను.

పద్మ—తరువాత?

నర—అతఁడు మిథిలానాథుకూఁతుం జూచి మునుపటి మాడ్కి నడుగ నబ్బాల:—

"అరయ నామానమును గాచునట్టివాఁడు
నాదుప్రాణేశుఁ డే సుమ్ము నళిననయన!"

యన నతం డచ్చటినుండి యరిగెను.

పద్మ—పిమ్మట?

నర—ఆతండు వంగదేశంబునకుం బోయి యచటి నృప నందనిం గని తొల్లింటిచందంబున నడుగ నగ్గోల:—

"అరయ నామానమును గాచునట్టివాఁడు
మేటిమగఁటిమి గలనాడు మేనమామ"

యని పలుక నతం డక్కడినుండి వెడలెను.

పద్మ—అటు తరువాత?

నర—ఆతఁడు పాంచాలభూపపుత్త్రిని వీక్షించి పూర్వము వలె నడుగ నమ్ముగ్ధ:—

"అరయ నామానమును గాచునట్టివాఁడు
నాదుసోదరుఁ డే సుమ్ము మేదినీశ!"

యని నుడువ నతఁ డద్దేశమును వదలి వెళ్లెను.

పద్మ—అటు పిమ్మట?

నర—అతండు కాశ్మీరరాజసుతను బొడఁ గని పూర్వ రీతిం బ్రశ్న సేయ నబ్బేల:—

"అరయ నామానమును గాచునట్టివారు
నాదుచెలికత్తియ లె సుమ్ము నతవిపక్ష!"

యని వచింప నతం డాచోటుం బాసెను.

పద్మ—తర్వాత?

నర—అతఁడు కన్యాకుబ్జరాజన్యకన్యం గాంచి యథోక్తముగ నడుగ నయ్యబల:—

"అరయ నామానమును గాచునట్టివారు
పటుసమర్థు లౌరక్షకభటులె సుమ్ము.

అనఁగా నాతం డారాజ్యమును గడచి పయన మాయెను.

పద్మ—తదనంతరము ?

నర—అనంతర మతం డేదేశమున కేగెనో యేమి జరిగెనో నాకుం దెలియదు.

పద్మ—శాస్త్రిగారూ! యువరాజుగారి మనోరథంబు సఫలంబు గాదు సుఁడీ.

నర—అట్లనకుము. దైవానుకూల మున్నచో నది దుర్లభ మయినది కాదు. శర్మా! ఇప్పుడు చాలసే పాయెను. కనుక రమ్ము; నేఁడు మన మొక్కచోట నె దేవతార్చనముం జేసికొని, పిమ్మట నిజమార్గానుసారుల మై వెళ్లుదము.

పద్మ—అట్లే కానిండు.

(అని యిద్దఱు నిష్క్రమింతురు.)

ఇది ప్రథమాంకము.



ద్వితీయాంకము.

దృశ్యము—పురోపకంఠము.

[గోపాలవర్మ ప్రవేశించును.]

గోపా—(తనలో) పెక్కుదేశంబులు సంచరించి యనేక రాజకన్యలలో ముచ్చటించితిం గాని నా యిచ్ఛకు వచ్చిన మచ్చెకంటి నొక్కర్తె నెక్కడం గానం జాల కిప్పు డీకర్ణాటక రాజధానికి వచ్చితిని. ఇక్కడి భూప పుత్త్రి మిగుల సుగుణవతి యని విందును. ఆమెం జూచుట కిది తఱి గాదు. మూఁడవజామున నగరు సొచ్చెదం గాక! గుఱ్ఱమును గడిగి మేఁత కై విడిచి, నేను స్నానాదికృత్యములం దీర్చుకొంటిం గావునఁ

గొంతతడ విచ్చటనె యుంట లెస్స. (అని యటు నిటు నడచి) ఆహా; అప్పుడే గ్రీష్మ మెంత యెక్కువ గా నున్నది!

చ. ఘనమలయాచలంబు శ్రమ
ఘర్మహరానిల మాశ్రయించఁ గా,
మనుజుల డప్పిఁ బాపఁ గల
మజ్జిగ నీరముఁ ద్రావఁ బూనుఁ, జం
దనమును దాల్చుఁ గామిపరి
తాపనివారణకామినీమణీ
తనులత యయ్యో! దుస్సహాని
దాఘదినంబులు దాఁపరింపఁ గాన్.

(మఱికొంచెము పరిక్రమించి, పైకిఁ జూచి) ఓహో! మధ్యాహ్న మయినదే!!

చ. గగనముమధ్యభాగమునఁ
గ్రాల ఖరాంశుఁడు సార్థకాఖ్యుఁ డై
యగములు కేవలాత్మచర
ణాశ్రితభాస్వదనాతపంబు లౌ,
ఖగములు నూత్నపల్లవని
కాయము చాటున దూఱఁ బూనెడున్,

మృగములు మంజుకుంజముల
మెల్లనఁ జొచ్చెడుఁ దాపశాంతికై.

ఆతపతాప మతిశయించుచుండుటవలన ననతి దూరం బునం గన్పట్టుచున్న యారమణీయారామమున విశ్ర మించెదను. (కొంచెము నడిచి, శకునమును సూచించి)

క. కుడిబుజ మదరెడు నిపు డి
క్కడ నేమి శుభంబు నాకుఁ గలుగునొ! మును నా
పడినశ్రమము లింతటితోఁ
గడతేఱునొ? భావిఫలము గన లేము గదా!

(అని యించుక నడచి) ఓహో!

గీ. సకలసుమనోయుతం బయి స్వర్గము వలె,
ననిశసౌరభ్యవాస మై యలక పగిది,
శీతలకరమై శశిబింబ రీతి గాను
దనరు చున్న దీసుందరోద్యానవనము.

ఈమనోహరారామంబునం బ్రవేశించి, కొంతతడవు విహరించెదం గాక! (ముందుం జూచి నిరూపించి) ఎవ్వరో మువ్వురు వనవిహారము సలుపుచుం బుష్పా పచయంబుం జేయుచున్నవారు! వారలు:—

క. రతిపతినిర్మితకనక
ప్రతిమలొ, భూమిగతకంపవర్జితశంపా
లతికలొ, తారలొ, వనదే
వతలో, కర్ణాటధరణివరపుత్రికలో?

కర్ణాటకేశ్వరుం డగు కేశవవర్మగారి నగ రిక్కడికి మిక్కిలి సమీప మగుటంజేసి, వీరలు రాజసుతలు గా నోపుదురు. కాని, కేశవవర్మగారి కొక కొడుకు నొక కూఁతురు మాత్రము గలరని వింటిని. కాఁబట్టి నే నొకసంబడు పొదరింటి మఱుంగున నిలిచియుండి, వీరి పలుకులవలన నె వీర లెవరో తెలిసికొందుం గాక!

(అని నిష్క్రమించును.)

దృశ్యము—ఉద్యానవనము.

[ఇందుమతి చారుమతి యను నిద్దఱు చెలులతో మానవతి యథోక్తము గాఁ బ్రవేశించును.]

మధురగతిరగడ.

ఇందు— అనిలచలిత లతి - కావళి యాడెడు
ననఁబోఁడులచం - దంబున నొప్పెడు.

చారు— కదలునిజకిసల - కరవరముల నిను
విదితముగఁ బిలుచు, విటపాళిని గను.

మాన— పెల్లుగఁ బూయుచుఁ - బృథివీఖంబున
మల్లెలు దిక్కుల - మాడ్కిఁ జనుం గన

ఇందు— సుమవతి యగులత - సోఁకి మధువ్రత
సమితి యలరి రొద - సలిపెడు మానిత !

మాన— కలకంఠము సహ - కారరసముఁ గొని
లలితరుతమునఁ జె - లంగెను భామిని!

చారు— పున్నాగనికట - మున కేగకు మటు ;
సన్నవజల జే - తుణరో! ర మ్మిటు.

ఇందు— త్వరపడి ముట్టకు - పల్లవ బృందము.
తరుణీమణిరో! - తఱేఁగెడు నందము.

చారు— గుచ్ఛములను నీ - గోళులఁ దాఁకిన,
స్వచ్ఛత సెడి యవి - వాడు గజగమన!

మాన— కువలయమును గొను - కోరిక విడువుము.
సువదన! యరసి య-శోకముఁ బడయుము.

చారు— నీముఖమును గని - నీట మునింగిన
తామరసంబును - దలఁపకు మంగన !

ఇందు— బోటిరో! నీకె - మ్మోవికి సరియగు
పాటలమును సం - పాదింపం దగు.

మాన— దిరిసెపుంబువ్వులం - దీయుము క్రన్నన;
శిరమునం దాలిచి - చేయుము మన్నన.

(అని పువ్వులు గోయు చుందురు.)

గోపా—(ప్రవేశించి, పొదరింటిమఱుంగున నిలిచి యుం డును)

ఇందు—చెలియా, మానవతీ! కుసుమాపచయము నించుక మాని, యిక్కడికి వచ్చెదవా? నీకొక్క ప్రియముం జెప్పెదను.

మాన—చెలీ! ఇందుమతీ! ఏమి ప్రియ, మేమి ప్రియము? (అని సమీపించును.)

ఇందు—చెలియా! కనుం గొనుము. నీవు నాటిన మాధవీ లతిక బాలరసాలసాలమున నల్లిబిల్లి గా నల్లు కొనుట యే కాక ఫలవతి యై రంజిల్లు చున్నది.

చారు—(సమీపించి) అయ్యో! మానవతికి నింకం బరి ణయ మయిన సు గా లేదు.

మాన—చాలుం జాలు. చారుమతీ! నీచమత్కారము నీకం గట్టి పెట్టుము. చెలీ, యిందుమతీ! నే నీలతికను జూచుటవలన నిపు డమందానందకలిత నై తిని.

ఇందు—చెలియా! తగిన వరుని చెంత నున్న నిన్నుఁ గన్నచో మాసంతసమునకు సైతము మితి లేక పోవుం గదా!

మాన—చెలీ! నీవు చారుమతి నే పోలు చున్నదానవా?

చారు—సకియా! మే మే మంటిమి? "నిజ మాడిన నిష్ఠురము" గాఁ బోలు!

మాన—"పెండ్లి పెండ్లి" యని మీ రెల్లపుడును బలవరించు చుందురు; మఱి యు నపహాస్యముఁ జేయు చుందురు. కావున మీ చెంత నుండ రాదు. దూర మేగి నాపనిని జేసికొందును.

(అని దూర మేగి, పూవులు గోయు చుండును.)

చారు—నెచ్చెలీ, యిందుమతీ! మానవతి కెంత కినుక గలిగెను.

ఇందు—కనుక మన మిపు డా రాజపుత్త్రిని డాయక, యిచ్చటనే పూవులు గోయుచుందము. సఖీవత్సల యగు నామెయలుక లవకాలము మాత్ర ముండును.

చారు—ఔను. (అని యిద్దఱు ను బూలు గోయు చుందురు.)

గోపా—(తనలో) ఆమె కేశవవర్మగారి తనయ; వీ రిద్దఱు ను జెలికత్తియలు. అందకత్తెల నెందఱినో కాంచితిం గాని యీనృపనందనిసుందరత్వ మెవ్వారియందుం గాన రా దయ్యె. ఆహా! ఏమి యీ మొగముతీరు!

చ. సతతవికాసముం ద్రదిమ
సాగము స్వచ్ఛముఁ గాంచి మించు నీ
యతివమనోహరాస్యమున
కంబుజదర్పణచంద్రబింబముల్
జత యగు నంచుఁ బల్కునరు
జాణ యఁ టంచు బుధు ల్గణింతు రే?
వెతకఁగ జోడు లేదు; పృథి
వీస్థలి దీనికి సాటి యిద్ది యే.

ఆలోచింపఁ గా:—

గీ. విశ్వరంజనుఁ డగుశశి ప్రీతిఁ గోరి
కజము నీటఁ దప మొనర్చి కాంతనయన
యుగ్మరూపంబుఁ దాల్చి ముఖోడురమణ
బింబసహవాససౌఖ్యప్తిఁ బెల్లు దనరు.

భళీ! ఇక్కలకంఠికంఠ మెంతసొం పయినది!

P. 32



గోపా— ... ... విశ్వరంజనుఁ డను శశిప్రియఁ గోరి, కజము నీటఁ దప మొనర్చి కాంతనయన యుగ్మరూపంబుఁ దాల్చి ముఖేందురమణ, బింబసహవాససౌఖ్యాప్తిఁ జెల్లు దవరు

క. తరళాయతనేత్రాకం
ధరమును గాసంత వోల దరముం బ్రీతిఁ
ధరధరుఁడు పాణిఁ బూనును,
బరిపూతంబనుచు జనులు భావింతు రెదన్.

బాపురే! ఈయన్నులమిన్న సన్నపున్నడుము గన్నులకుం గనంబడ దన్న నత్యుక్తిగాదు.

క. తరుణీమణిమధ్యముచేఁ
బరాజితము లగుచు సింహావరము వసుమతీ
ధరసుతను! డిమరుకంబు త్రి
పురహరు; గగనంబు విష్ణుమూర్తిం జేరెన్.

బళా! ఇమ్మందయానయడుగులచందము నాడెందము నాకర్షించెడు!

క. వరహీరకరదనామృదు
చరణవికసితారుణజలజద్వయము మనో
హరలీలాకృతి నొప్పును
ధరణీతరుణీనవావతంసం బనఁ గాన్.

వే యేల? ఈలతాంగిని సృజించుటచేత నే కంజజుండు విబుధజ్యేష్ఠుండయ్యె. ఈ బాలామణిని ధరించుటచేత

నే ధర వసుంధర యయ్యె. (అని మానవతి నె మోచుచుండును)

మాన—చెలులారా! చెలులారా! అయ్యో! పలుక రేల? నాపై నలిగితిరా?

ఇందు } చారు } —మేము రాజకన్యలమా, హాస్య మాడిన నలుగుటకు? మేము పలుక కుండుటకుఁ గారణము నీ పిలుపు వినఁ బడక పోవుట యె.

మాన—నన్నకసక్కెము లాఁడ వల దని, పూవులు గోయుచుంటిం గాని, మీయందలిగితినా? మాటలు మాని, పనిఁ జేయుట వలన నే కదా కావలసిన పువ్వులను వేగము గా సంపాదింపఁ గలిగితిమి!

ఇందు } చారు } —దాని కేమి? చెప్పుము, నీ వేల మమ్ముఁ బిలిచితివో?

మాన—"కావలసిన పూవులు చిక్కెను; చాల నే పయ్యెను. కావున నింకఁ బురంబునకు వెళ్లుద" మని.

ఇందు } చారు } —అ ట్లే చేయుదము. నడువుము. (అని ముగ్గురు నిష్క్రమింతురు.)

గోపా—(తనలో) ఎలనాగ లేగిరి. రాచకూఁతురు మిగుల సొగసయినది నిజ మె; గుణవంతు రా లగునో, కాదో? సుగుణము లేనిసుందరత్వ మేల?

గీ. సుగుణములు లేక కేవల సుందరాంగ
దీప్తిచే లోకలోచనతృప్తిఁ జేయు
బాల నెప్పుడు నొల్లఁడు పండితుండు
మురిఁడిపండును మోదుగుపువ్వు ను బలె.

కనుక నే నిప్పుడె నగరు సొచ్చి, రాజాజ్ఞను బొంది, యమ్ముద్దియ బుద్ధిని బరీక్షించెదను.

(అని నిష్క్రమించును.)

దృశ్యము—కర్ణాటకరాజభవనము.

[కేశవవర్మమహారాజును శ్రుతధృతిమంత్రియుఁ గూర్చుండి ప్రవేశింతురు.]

కేశ—మంత్రి, శ్రుతధృతీ! మనదేశము వివాదశూన్యముగా నున్నదా? ప్రజ లానందము నొందు చున్నవారు గదా?

శ్రుత—

ఆ. వె. దైవభీతి లేక ధర్మంబు విడనాడి
ఖ్యాతిహీను లై దురాశఁ బూను
జనులు గలుగుదేశమున వివాదంబులు
మెండుగాఁ బొసంగు చుండు నధిప!

నీతియుతు లుండు మనదేశంబున వివాదంబులు పుట్టు టెట్లు? ఇఁక జనుల సంతోషమా?

క. దుష్టాళిశిక్షణంబు ను
శిష్టావళిరక్షణంబు సేయుచు నీతి
భ్రష్టుఁడు గానినృపాలుఁ డ
రిష్టములను బాపి ప్రజల హృష్టులఁ జేయున్.

ధర్మస్వరూపు లగు ప్రభువువారు పరిపాలించుచుండఁ బ్రజలు మోద మొంద కుందురే?

కేశ—మంత్రీ! సింహళమును జయించి యచ్చట నే యున్న చిరంజీవి వార్త నేఁ డే మయినను దెలిసినదా?

శ్రుత—మహారాజా! మనసేనాధిపతిచేతఁ ద్రిప్పి వేయఁబడిన కొంతసేన నేఁడె మనరాజధానిం జేరెను. మఱియు నతండు నాపేర వ్రాసిన జాబువలన యువరాజుగారును దానును మిగిలిన దండుతో నింకఁ గొంతకాల మక్కడనే యుండి వర్షారంభమున నిక్కడఁ బ్రవేశించుటకు నిశ్చయించుకొనినట్లు తెలియుచున్నది.

కేశ—అట్లే చేయ వచ్చునని ప్రత్యుత్తరముఁ బంపుము.

శ్రుత—చిత్తము.

కేశ—మంత్రీ! దుష్టుఁడయిన సింహళద్వీపేశుఁ డిప్పుడు మన కారాగారమున నుండుట వలన నే నెంతయు సంతుష్టుఁడ నైతిని.

శ్రుత—మహారాజా! మనరాజ్యము నిష్కంటక మయినది.

కేశ—అయినను, మంత్రీ! మానవతిని దలంచినచో, నా చిత్తము చింతాయత్తము గాక మానదు. ఏల యనః—

గీ. పరిణయములేక జనక మందిరమునందు
మసలు చుండెడు యువతికుమారికంటె
భార మగుపదార్థం బీప్రపంచమందు
వెతకినం గనిపింపదు వేయొకండు.

శ్రుత—కావున నే వివాహము సేయక యౌవనవతి యైన పుత్త్రిని మూఁడు సంవత్సరములకంటె నెక్కుడుకాల మింట నుంచఁ దగదని మనువు సూచించెను. పరాశరుఁడు "దశవర్షా భవేత్కన్యా" యని చెప్పి, యౌవనారంభం బె పరిణయంబునకు యుక్తకాలం బని తలంచెను. మఱికొంద "అష్టవర్షా భవేత్కన్యా" యనిరి.

ఇట్లు క్రమక్రమముగా మనదేశమున బాల్యవివాహ మనుమతింపఁ బడఁగా నిప్పటివారు కొన్నిమాసముల యీడు గల పిల్లలకు సైతము బొమ్మలకుం బలెఁ బెండిలి సేయ మొదలు పెట్టిరి.

కేశ—మంత్రీ! బాల్యవివాహంబు నిషిద్ధం బని యె నా తాత్పర్యంబు. మానవతికిఁ బదునాలేండ్లు గడచు వఱకుఁ బరిణయ ప్రయత్నము సేయకుండుట యే దానికిఁ దార్కాణము. ఇఁక నాలస్య మొనర్పక, వరాన్వేషణము కర్తవ్యము.

క. ఘనవంశజుండు, మీనాం
కుని గేరెడు సుందరుండు, కోవిదుఁడు, మహా
ధనబలయుక్తుఁడు, భూపతి
వినుతుఁడు, జామాత యగుట పృథుఫలము గదా!

ఉక్తగుణగణాలంకృతుని నీ వెఱుంగుదు వే?

శ్రుత—మహారాజా! తగుచారులవలన నింతకు మున్నె తెలిసికొని యున్నవాఁడను. భవత్పుత్రికామణికి నన్నిటం దగినవారు కళింగదేశయువరాజుగారె.

కేశ—మంత్రీ! మనము విని యుండ లేదా "ఆయన యేలొకో దేశాటనము సేయుచున్నవాఁ" డని?

శూరసేనుఁడు—[ప్రవేశించి] జయము. జయము. మహా రాజా!

కేశ—శూరసేనా! ఏమి సమాచారము?

శూర—ఏలికను దర్శింపఁ గళింగదేశపు యువరాజుగారు హాజారము దగ్గఱ వేచియున్నవారు.

కేశ—ఏమి! గోపాలవర్మగారా?

శూర—ఔను. మహాప్రభూ! వారె.

కేశ—మంత్రీ! ఎంతవింత! తాన మాడ నెంచిన తీర్థ మెదురుకొని నట్లున్నది!

శ్రుత—మహారాజా! విధివిధాన మనిర్వచనీయము.

కేశ—మంత్రీ! నీ వేగి, సగౌరవముగా నాతనిని దోడు కొని రమ్ము.

శ్రుత—చిత్తము. [అని యేగి, గోపాలవర్మతోఁ బ్రవే శించును.]

కేశ—(లేచి, యతనిని గౌఁగిలించి, పీఠముం జూపించి) యువరాజా! ఈ పీఠము నలంకరింపం దగు.

గోపా—చిత్తము. (అని వసింప నందఱును దమతమపీఠ ములపైని వసింతురు.)

కేశ—యువరాజా! మీకుఁ గుశలమా? భవదీయసుకుమారశరీరము దేశాటన పరిశ్రమము నొందఁ గారణమేమి?

గోపా—భవదాశీర్వచనమహిమవలన నాకుం గుశలం బ. మహారాజా! అవధరింపవలయును:—పూజ్యపాదులగు మానాయనగారు నాకు వివాహము సేయ యత్నింపఁ గా "నేను స్వయముగాఁ గన్యకను జూచి మాటాడినంగాని వివాహ మాడఁ జాల" నని నే విన్నవింప, దానికి వారు సమ్మతించి నన్నుఁ బంపఁ గా నేను బయలు వెడలితిని.

కేశ—కన్యకను గని మాటాడితిరా?

గోపా—దక్షిణాపథమందలి రెండు మూఁడు దేశములు దక్కఁ దక్కిన భరతఖండములోని యెల్ల దేశముల కేఁగి, తత్తద్రాజకన్యలం గాంచి ముచ్చటించితిం గాని నాయిచ్ఛకు వచ్చిన గుణవతి నొకతె నైనం జూడఁ జాల నైతిని.

కేశ—మీరు రాజకన్యలతో సంభాషించుట యెట్లు సంభవించెను?

గోపా—వారల తండ్రుల యనుమత్యనుసార మె.

కేశ—వరుఁడు ముందు గాఁ గన్యతో మాటాడి, పిదపఁ బాణిగ్రహణము సేయుట మనలో నెక్కడ నైనం గలదా ?

గోపా—లేక పో వచ్చును. నావ్రతము మాత్రము "నేను స్వయముగా నె ప్రసంగించిన సుగుణవతిపాణి నె గ్రహింపవలె" నని.

కేశ—మీయిచ్చకు వచ్చిన కన్యక యెచ్చటఁ లభింపనిచో ?

గోపా—బ్రహ్మచర్య మె శరణము.

కేశ—(జనాంతికము గా) మంత్రీ! కంటివా యీసుందరుని ?

చ. సితకరుఁ గేరుమోము, సర
 సీజముల న్నగునేత్రము, ల్మధు
వ్రతతతి మించు ముంగురులు,
 వజ్రకవాటము మీఱుఱొమ్ము, నా
యతకరితుండముం దెగడు
 నం గగుబాహుయుగంబుఁ గల్గు నీ
క్షితిపతిసూనుఁ డొప్పుఝష
 కేతుఁడు రూపముఁ దాల్చెనో యనన్.

శ్రుత—(జనాంతికము గా) సుందరత్వము మాత్ర మే కాదు; వీరి పాండిత్యము సైత మసమాన మైనది!

కేశ—నేను న ట్లే విని యున్న వాఁడను.

క. ఉరుపాండిత్యంబు ను సుం
దరతరరూపంబుఁ గలిగి తద్దయుఁ జనునీ
నరవరతనయుండు మనో
హరపరిమళమిళితహాటకాబ్జము వోలెన్.

శ్రుత—మహారాజా! నేను మొదట నే మనవి చేసి యుండ లేదా "మానవతికి నన్నిటం దగినవారు వీ రౌ" యని?

కేశ—ఈతనికి మానవతి నీయ నాకుం బరమసంతోషం బ. కాని, యితనికోర్కి యె యుక్తముగా లేదు. మానవతితో మాట లాడిన పిదప నితండు పరిణయంబున కంగీకరించు నేని నేహానియుం గలుగదు. అట్లు కాక నిరాకరించు నేని మనకు మానభంగము గాదే?

శ్రుత—మహారాజా! సంశయింపం బని లేదు. వీ రింత గా బరిశీలించుచుండుట సత్కన్యకొఱకుఁ గదా! మానవతిం జూచి ప్రసంగించినచోఁ దల్లావణ్యసుగుణ లుబ్ధు లై వీరు దప్పక పెండిలి కీయ కొందురు. సందే

హము లేదు. ప్రభువువారు దయ చేసి వీరికోర్కె నెఱవేర్పుఁడు.

కేశ—(కొంచె మాలోచించి, ప్రకాశము గా) యువ రాజా! మీరిక్కడికి రాఁగతం బేమి?

గోపా—మహారాజా! మీకొక పుత్త్రికామతల్లిక గల దని విని వచ్చితిని. మీ రంగీకరించినచో నామెతో మా టాడి చూచెద. లేనిచో నాజ్ఞను గైకొని నిజేచ్ఛం జనియెద.

శ్రుత—"మా టాడి చూచెద" ననిన మీయభిప్రాయ మేమి?

గోపా—ఆమెను గని కొన్ని ప్రశ్నము లడిగెదను. వానికి సదుత్తరము లిచ్చునేని నామెను వివాహ మాడెదను.

కేశ—యువరాజా! రాజులందఱు ను దమతమ సుతుల తోడ మీరు మా ట్లాడ నంగీకరించి యుండఁ గా నేను మాత్ర మంగీకరింపనా? (ప్రతీహారుం జూచి) శూరసేనా! నీవు మానవతీసమీపమున కీయువరాజు గారిని వెంటం గొని చని యీయన నామెకుం దెలిపి

నామాటలు గాని ట్లనుము:—"ఇతని ప్రశ్నంబులకుం దగు నుత్తరంబు లొసంగ వలెను."

శూర—చిత్తము. (అని గోపాలవర్మతో నిష్క్రమించును.

కేశ—మంత్రీ! రమ్ము. ఇంతలో మన మించుక యుద్యాన వనవిహారము సల్పి వత్తము.

శ్రుత—చిత్తము.

(అని యిద్దఱు నిష్క్రమింతురు.)

దృశ్యము—ప్రాంగణము.

[సఖీద్వయసహిత యై మానవతి గూర్చుండి ప్రవేశించును.]

మాన—సకియా, చారుమతీ! నేఁ డేల నా యెడమఃబుజ మదరుచున్నది?

చారు—దానిఫలముఁ జెప్పినచో నీవు కోపింతువు.

మాన—చెలీ, యిందుమతీ! వింటివా చారుమతి పలుకులు?

ఇందు—విన నేమున్నది? "త్వరలో నీకుఁ బరిణయ మగు" నని చెప్పినచో—

మాన—సరి సరి. ఎల్లప్పుడు మీమది వివాహముమీఁదనే యుండును గాఁబోలు!

చారు—నీ వట్లందు వని యే శకునఫలముం జెప్పకుంటిని.

ఇందు—చెలులారా! చూడుఁడు. చూడుఁడు. శూరసేనుని వెంట నొక సుందరుఁడు వచ్చు చున్నవాఁడు!

చారు—(నిరూపించి) అతం డొక రాజనందనుండు.

ఇందు—కన్యాంతఃపురంబున కేల వచ్చు చున్నవాఁడు?

చారు—మానవతి యతని నంగీకరించినచోఁ బెండిలి సేయ మహారాజుగారు నిర్ణయించి యుందురు.

ఇందు—నెచ్చెలీ! ఆసొగసుకాఁడు మనచెలియకు దగిన మగండె సుమ్ము.

చారు—అందుచేత నే మహారాజుగా రాతని నిక్కడికిఁ బంపించిరి.

మాన—చాలు. చాలు. మీయసంబద్ధప్రలాపముల నిఁక గట్టి పెట్టుఁడు; ఆ వచ్చువారు వినఁ గలరు. చెలులారా! లెండు. మనము నిలుచుందము. (అని యందఱు నిలుచుందురు.)

శూర—[గోపాలవర్మతోఁ బ్రవేశించి] రాజకుమారీ! (వ్రేలితోఁ జూపుచు) కళింగదేశపు యువరాజుగా

రయిన వీరు మిమ్ముం గొన్ని ప్రశ్నము లడుగుదురు. వానికి సదుత్తరము లియ్యవలె నని మహారాజుగా రాజ్ఞాపించు చున్నవారు.

మాన—నాయనగారి యాదేశము శిరోధార్యము గదా.

ఇందు—(గోపాలవర్మతో) మీ రీపీఠము నలంకరింపుఁడు.

(అని యొకపీఠముం జూపించును.)

గోపా—(కూర్చుండి) బాలికలారా! మీరును మీమీ పీఠములపైని వసియింపుఁడు.

(అన నబ్బాలలు వసియింతురు.)

చారు—(గోపాలవర్మతో) మీ రడుగవలసినవాని నుపక్రమింపవచ్చును.

గీతములు.

గోపా—ఎల్ల వ్రతములలో గొప్ప దే వ్రతంబు?

మాన—(తలవంచుకొని) అమర జేగీయమానసత్య వ్రతంబు.

గోపా—దానములయందు ఘన మగు దాన మెద్ది?

మాన—అన్నదాన మె యుత్కృష్ట మయిన దెన్న.

గోపా—ధారుణీతలంబున దొడ్డవార లెవరు?

మాన—విమలవిజ్ఞానవంతు లె పెద్ద లరయ.

గోపా—వనిత! యీలోకమున భాగ్యవంతు లెవరు?
మాన—ఉన్న దానితో సంతుష్టిఁ గన్న వారు.
గోపా—ఎపుడు నుండవలసి నవి యెవ్వి? సుదతి!
మాన—దేవ దేవునిభక్తియు జీవదయ యు.
గోపా—వర్జనీయంబు లెయ్యవి? వనజ నేత్ర!
మాన—ప్రాణిహింస యు స్వార్థపరత యు దలఁప.
గోపా—నిత్యసంతోష మెపు డొప్పు? నిర్మలాంగి!
మాన—రాగము ను ద్వేషము ను బాసి సాగునపుడు.
గోపా—చెపుము దేనివలన సర్వసిద్ధు లబ్బు?
మాన—చిత్తనిగ్రహమువలన సిద్ధు లొదవు.
గోపా—చేడె! నీదుమానంబుఁ గాఁపాడువారు
జగతి నెవరు? వచింపు సంశయము విడిచి.
మాన—కాంత తనమానమును దా నె కాచుకొనఁగ
వలెను గాక పరులు గావఁ గలరె యెందు?

గోపా—(తనలో) ఏమి యిబ్బాల బుద్ధికుశలత! నేఁ జూచిన రాజకన్యలలో నీమెను బోలినది యొక్కతె యును లేదు. ఈమె లక్షణములం బట్టి యాలోచించిన నీపె మిగుల గుణవంతురా లని యే తోఁచు

చున్నది. కావున నీ వామె నె పరిణయంబుఁ జేసికొని సుఖింతువు గాక! (ప్రకాశముగా) కన్యామణీ! నీ సుగుణసౌందర్యముల చేత నాచిత్త మాకృష్ట మయినది. కనుక నిన్ను వివాహ మాడ నంగీకరించి తిని. ఈనాసమ్మతి నిప్పుడె మీనాయనగారి కెఱిఁ గించెదను.

మాన—(సిగ్గుచేతఁ దలవంచుకొనును.)

గోపా—(పశ్చిమదిశను జూచి) బాలామణీ! చూడుము. చూడుము.

మ. దినరా జింద్రదిశాసతీవిరహజా
    ర్తిఁ గ్రుంకె నైపలే కాత్మరా
  గనిధానంబుఁ బ్రదోషరాగమిష లో
    కంబంతటం జల్లి, దూఁ
  క నపారాపరవార్ధి, నంబుకణముల్
    ఖం బంటుచుం జుక్కలై
  తనరెన్; రిక్కలపిండుఁ జుక్కలను లే
    తారార్కుణ మా దీనికిన్.

కావునఁ గాలోచితకార్యంబులకొఱ కిపుడు విడిదికిం జనియెదను. (అని శూరసేనునితో నిష్క్రమించును.)

చారు—మానవతీ! మావి యసంబద్ధప్రలాపములా?

ఇందు—చెలియా! శకునము ఫలితము కానున్నదిగదా!

మాన—(పలుకక తల వంచుకొని యుండును.)

ఇందు—చెలియా! పలుక వేమి?

చారు—నృపసుతవ్యాప్తచిత్త యగుసకియకు మనమాటలు వినం బడకున్నవి. ఇందుమతీ! కనుంగొనవా యా స్వేదపులకయుతగండయుగమును?

మాన—(తనలో) వీరికోడిగము లంతకంతకు హెచ్చుచున్నవి. కనుక వీరి మనంబులను బ్రసంగాంతరంబునకుంద్రిప్పి చూచెదను. (ప్రకాశము గా) చెలులారా! మీయెగతాళిపలుకుల నించుక విడిచి, తూర్పుదెసం గనుఁడు:—

చ. సకలకలాయుతుం డగుచుఁ
జంద్రుఁడు మిన్ను నలంకరింప వి
కృతికరము లెల్ల గా నెసఁగి
గంద మలందినమాడ్కిఁ దోఁచెఁ; గా
ముకమన మట్లు నీరనిధి
పొంగెను; గల్వలు లోకలోచనా
లికరణిఁ దెల్వి నొందె; వఱ
లెం గడు రాత్రి చిరంటిరీతి గాన్.

ఇందు—చెలీ! భర్త సూర్యాస్తమయమును వర్ణించె నని నీవు చంద్రోదయమును వర్ణించితివా?

చారు—చెలియా! నీపద్యముయొక్క మూఁడవపాదమును

"మేటికడలి పొంగె నామనము
తేవ గ" నని పఠియింపక,
"కాముక మన మట్లు నీరనిధి
పొంగె" నని యేల పఠించితివి?

ఇందు—ఓహో! ఇన్నినాళ్లకా "రాత్రి చిరంటిరీతి గాఁ" దోఁచుట?

మాన—(లేచి) చెలులారా! మీకోడిగపుమాటల నెప్పటికి న్మానరు. కాన నిఁక మీచెంత నుండ రాదు. అమ్మగారి సన్నిధి కేగెదను.

(అని నిష్క్రమించును.)

ఇందు, చారు—మగనిం జూచినమాత్రాన మమ్ము విడుచుట న్యాయమా? చెలియా! నీవు మమ్ము నెడ పెట్టినను, నిన్ను మే మెడఁబాయము సుమ్ము.

(అని యామె వెంట నేగుదురు.)

ఇది ద్వితీయాంకము.



తృతీయాంకము.

దృశ్యము—రాజమార్గము.

[ఒకదెసనుండి శూరసేనుండును వేఱొకదెసనుండి వీరసేనుండును బ్రవేశింతురు.]

శూర—ఏమోయీ, వీరసేనా! సింహళమునుండి యెప్పుడు వచ్చితివి?

వీర—శూరసేనా! ఇదె, వచ్చుచున్నవాఁడను.

శూర—యువరాజుగారు మొద లయినవా రందఱికిని క్షేమమా?

వీర—అందఱును సుఖముగా నున్నవారలు.

శూర__యువరాజుగా రిచ్చుటి కెప్పుడు విచ్చేయుదురు?

వీర__ఇంకఁ బదిదినంబులు పట్టు నని తోఁచెడిని.

శూర—వింత లే వయిన ను గలవా!

వీర__ఏమి యును లేవు. యువరాజుగారిసందేశముం గొని వచ్చితిని. దేవిగారిని దర్శింప నిది సమయమా!

శూర__ఏ దేవిగారిని?

వీర—ఏమోయీ! అ ట్లడుగు చున్న వాఁడవు! గుణవతీ దేవిగారు దక్క నేకపత్నీ వ్రతు లయిన మన మహా రాజుగారికి వేఱుదేవేరులు గలరా?

శూర—మనమహారాజుగారికిం గల రంటినా!

వీర__అ ట్లయినచో, నీయభిప్రాయ మేమి?

శూర—"గుణవతీదేవిగారినా? లేక మానవతీదేవి గారినా?" యని,

వీర__ఏమీ! రాజకుమారిగారిని దేవిగా రను చున్న వాఁడవు!

శూర__దేవిగా రయిన ను, దేవిగా రన వలదా!

వీర__అ దెప్పుడు? శూరసేనా! దయచేసి, సవిస్తరము గాఁ జెప్పుము.

శూర—సుగుణములు గలచక్కనిరాచకన్నెను గోరి, కళింగదేశపు యువరాజుగారు పెక్కుదేశంబులు దిరుగుచు నిక్కడికి విచ్చేసి, శ్రీమానవతీహృతచిత్తు లగుటం జేసి, పరిణయోత్సవము జరిగి నేఁటికిఁ బదునైదు దినము లయ్యెను. జాయతోఁడ యువరాజుగారు స్వదేశమున కేగఁ ద్వర పడుటవలనఁ దత్ప్రయాణోచితకార్యంబులను మహారాజుగా రిపుడు చేయించు చున్నవారు.

వీర—ప్రయాణ మెపుడు?

శూర—ఇఁక రెండుగడియలలో

వీర—ఆలాగా? వధూవరులతో నెవ రెవ రేగుదురు!

శూర—రెండుగుఱ్ఱములు దప్ప, వెళ్లువారు మఱెవ్వరు నులేరు.

వీర—అశ్వపాలకులయిన ను వెళ్లరా?

శూర—వెళ్లరు.

వీర—కారణ మేమి?

శూర—సేవకులు వెంట నున్నచోఁ బ్రయాణంబునకు విలంబము ఘటిల్లు నఁట. కావున నిప్పుడు వధూవరులు మాత్ర మె బయలుదేఱి, కళింగదేశమును జేరిన

తోడనె జాబు వ్రాయుదు రఁట. అంతట సరణము గా నొసంగఁ బడిససకల వస్తుసహితచతురంగసైన్యము పంపఁ బడు నఁట.

వీర—దూరదేశమునకుఁ దోడు లే కుండ వధూవరులను బంపుట యుక్తము గా దని తోఁచెడిని. మహారాజుగా రేమి సెలవిచ్చిరి?

శూర—సమ్మతించిరి. అల్లునియుల్లముం దల్లడింపఁ జేయుదురా?

వీర—మహారాజుగా రిప్పు డెచ్చట నుందురు?

శూర—దేవిగారిమందిరమున నుండి, పుత్త్రీప్రయాణ ప్రయత్నముం జేయించుచుందురు.

వీర—నప్పు. మన మచ్చటికి వెళ్లుదము.

శూర—నే నక్కడికే కదా వెళ్లు చున్నవాఁడను. నడుపుము.

(అని యిద్దఱు నిష్క్రమింతురు.)

దృశ్యము—గుణవతీదేవిమందిరము.

[గుణవతీదేవి యుఁ గేశవవర్మ యు మానవతి యు
సఖులు ను ప్రవేశింతురు.]

గుణ—అమ్మా, మానవతీ! నీవు బుద్ధిమంతురాల వయిన నుఁ నత్తవారి యింటి కేగు చున్న దాన వగుటచేఁ గొన్ని నీతులను నీకుఁ జెప్పం దలంచితిని. వినుము.

మాన—అమ్మా! అవహితురాల నై యున్న దానను.

గుణ—

క. తనయా! మగఁడే దైవం
బనువిశ్వాసంబుఁ బూని యతనిమనసుచొ
ప్పున నెపుడు సంచరించుచుఁ
గను మిహపరలోకములను ఖ్యాతిఁ బ్రీతిన్.

మాన—అట్లే సంచరించెద. జననీ!

గుణ—

క. సవతులయెడ స్నేహమ్ము, గు
రువులయెడ న్భక్తి, ననుచరులయెడ దయ, బం
ధువులయెడ నాదరమ్ము, శి
శువులయెడం బ్రేమ నుంచు సురుచిరగాత్రీ!

మాన—అమ్మా! తప్పకుండ నుంచెదను.

గుణ—

క. ఉర్వీశు రాణి నే నని
గర్వింపకు మమ్మ వికచకంజదళాక్షీ!
సర్వప్రాణులు జగతిఁ
సర్వేశునినయనమునకు సములు దలంపన్.

మాన—గర్వంబు నెన్నటికిం బూనను.

గుణ—

క. కష్టసమయమున ధైర్యముఁ,
బుష్టిగ ధన ముండుసమయమున వినయంబుఁ,
శిష్టజనేప్సిత మగుసం
తుష్టి నిరంతరము నొందు తోయజవదనా!

మాన—ఆలాగున నె పొంది యుండెదను.

గుణ—

క. ఉరుతరభగవద్భక్తిని
వరగుణములఁ గలిగి యత్తవారికి మాకుం
జిరకీర్తిగౌరవంబులు
ధర నొనఁగూర్పుముసతీమతల్లి! కుమారీ!

మాన—అమ్మా! అవశ్య మారీతి నే చేయుటకు సర్వథా ప్రయత్నించెదను.

గుణ—అమ్మా! నేఁ జెప్ప నెంచినవి యివి యె. మీ నాయనగా రింక నేమి సెలవిచ్చెదరో?

కేశ—అమ్మా, మానవతీ! మీయమ్మనుడువులను లెస్సగా జ్ఞాపకముంచుకొను మనుటకంటె నేఁ జెప్పునది వే తే మున్నది? లెమ్ము. ప్రయాణసమయము సమీపించెను.

మాన—(లేచి) అమ్మా! ప్రణమిల్లు చున్నదానను. (అని మ్రొక్కును.)

గుణ—ప్రాణనాథాదరము గలిగి వర్ధిల్లుము. (అని కౌఁగిలించును.)

మాన—(కౌఁగిలించి) అమ్మా! మిమ్ము విడిచి యేగు చున్న కూఁతును మఱవకుఁ డనుటకు నాకు సిగ్గగు చున్నది. (అని కన్నీరు విడుచును.)

గుణ—అమ్మా! నన్ను నేను మఱచినప్పుడు కదా నిన్ను మఱచుట.

[అని చెక్కులు ము ద్దాడుచుఁ గన్నీరు విడుచును.]

మాన—(గద్గదస్వరముతో) అమ్మా! నాయెడఁబాటువలన భోజనాదులను మాని విశీర్ణత నొందకుఁడు.

గుణ—(కన్నీటితో) నన్నుఁ గూర్చి చింతింపకుము. మగని సేవసేయుచు ముదమున సమయమును గడపు చుండుము.

మాన—నాయనగారూ! ప్రణమిల్లు చున్నదానను. (అని మ్రొక్కును.)

కేశ—అమ్మా! వీరమాతవు కమ్ము. (అని లేవ నెత్తును.)

మాన—(కన్నీటితో) నాయనగారూ! అన్నయ్యను జూడ లేకపోయితి నను చింత నన్ను మిగుల వేధించు చున్నది.

కేశ—అమ్మా! అడలకుము. కొంత కాల మయినపిమ్మట నాతనిని నీకడ కంపెదను.

మాన—నాయనగారూ! మరల నే నిక్కడి కెప్పుడు వత్తును?

కేశ—కొన్ని నెలలు గడచినపిదప, నేను నీయన్నను గళింగ దేశంబునకుం బంపించి, నీమగనితోడ ని న్నిక్కడికి రప్పించెదను.

మాన—ఇది సత్య మా?

కేశ—అమ్మా! నే నెప్పుడయిన నసత్యముం బలికితి నే?

మాన—(సఖులను గౌఁగిలించి) చెలులారా! లోఁగడ మీయెడ నే నొనర్చినతప్పులను మఱచి, నన్ను మఱవకుఁడు.

(అని కన్నీరు విడుచును.)

ఇందు } చారు }—చెలియా! నిన్ను మఱచి యుండఁ గల మా? నిన్ను విడిచి బ్రదుకఁ గల మా? (అని శోకింతురు.)

మాన—(కన్నీటితో) నన్ను మఱచి యయిన ను, మీరు సుఖము గా నుండుఁడు. అం తే నా కోరిక.

ఇందు } చారు }—అవి యేఁటి మాటలు? చెలియా! నిన్నును నీ స్నేహమును గలలో నయినను మఱవం జాలుదుమా? (అని శోకింతురు.)

కేశ—ఇందుమతీ! చారుమతీ! మీరు గదా మానవతికి ధైర్యముం జెప్పెడివారు. అది యుం గాక, ప్రయాణ సమయమున నిట్లు శోకించుట యుక్త మా?

ఇందు } చారు }—మహారాజా! మమ్ము క్షమియింపవలయును. మేము సమయము నెఱుంగక పో లేదు. కాని, పొంగి

పొరలి వచ్చుచున్న సఖవిరహశోకాంబురాశి నాఁపం జాల కున్న వారము.

(అని కన్నీరు దుడుచుకొందురు.)

మాన—అమ్మా! ఈనాసఖులను నాకు మాఱుగాఁ జూచు కొనుచుండ వలెను. (అని చెలులచేతులను దల్లిచేతిలో నుంచును.)

గుణ—అమ్మా! నన్నెవ్వరి కప్పగించి వెళ్లు చున్న దానవు? (అని శోకించును.)

కేశ—దేవీ! ఇట్లు శోకించెద వేలా?

మ. సుతుఁ డాసింహళనాథు గర్వధరముం
జూర్ణంబు గాఁ జేసి శా
శ్వతకీర్తిందుముఖిస్వయంవరమున
న్వర్ధిల్లెదుఁ హృష్టుఁడై,
సుత యుక్తేశవివాహవైభవమునన్
శోభిల్లెదుఁ గావునన్
శతపత్రాక్షిరో! వంత నొందఁ దగునే!
సంతోషముం బొందవే.

గుణ—(కన్నీరు దుడుచుకొనుచు) నాథా! ఇది నా కమితానంద సమయమె. అయినంగన్నకడు పగుటం జేసి, వియోగకాలంబున నది గరఁగక మానదు.

కేశ—అమ్మా, మానవతీ! నడువుము. దేవీ! రమ్ము. అమ్మా యిని కొన్ని యడుగులు సాగనంపి వత్తము.

(అందఱు నిష్క్రమింతురు.)

దృశ్యము—కానసము.

[మానవతి యు ను గోపాలవర్మ యు ను శయనించి ప్రవేశింతురు.]

గోపా—(లేచి కూర్చుండి నలుదెసలు గని తనలో). ఓహో! అప్పుడె ప్రభాతసమయ మాసన్న మయినది! (ప్రకాశము గా) ప్రాణేశ్వరీ! ప్రాణేశ్వరీ! లెమ్ము. లెమ్ము. (అని మానవతిని దట్టి లేపును.)

మాన—(లేచి కూర్చుండి) ప్రాణేశ్వరా! ఏమి సెలవు?

గోపా—ప్రాణేశ్వరీ! ఇంకం బండుకొని యుండుట యుచిత మా? చూడుము:—

చ. ముగుదరో! నిష్కళంకపరి
పూర్ణనిరంతరభాసమానుఁ డై
తగుభవదాస్యచంద్రముని
దాఁ బరికించి కళంకి యెంత యుఁ

వగఁ గొని పశ్చిమాంబునిధి
వైళము గ్రుంకెను; మానవంతు లీ
జగమున మానభంగమును
సైఁపక గ్రుంకుట యుక్త మౌఁ గదా.

మఱియు ను

గీ. కాంతరో! త్వదీయాధిక కాంతి రాజి
త మగునఖపంక్తిముందఱఁ దారకాళి
యడర లేక కను మొఱంగఁ దొడఁగె నొక్కొ!
ప్రబలశూరుని ముందటి పంద పగిది.

మాన—కవిరా జగుప్రాణేశ్వరునికల్పనాచమత్కృతిఁ బొగడందర మా?

గోపా—ప్రాణేశ్వరీ! కల్పన గాదు; యథార్థమునే చెప్పితిని. కనుంగొనుము:—

ఆ. వె. సుప్తజనులలేప శ్రుతిహితము గ స్వర
ములను బాడఁ దొడఁగెఁ బులుగులగమి;
గాత్రములను దాఁకఁ గడఁగెను గమ్మని
చల్లగాలి మెల్లమెల్ల గాను.

అయినం గొందఱుసోమరులు మేలుకొనక, తమముసుంగులను సవరించుకొంచు నిద్రించు చుందురు.



గోపా— కాల కరివరదుఁడు వేయుగాఢతిమిర, చక్రనక్రవిచ్ఛేదకచక్ర మనఁగ
నరుణబింబంబు గగనంబు నందుఁ దోఁచె, నలిని ముదమంద భువనంబు వెలిఁగె నొండ.

మాన—ప్రాణేశ్వరా! లేవ లేక, స్వభావానందమయ మగునిట్టిసమయమును వ్యర్థము గాఁ బోనిచ్చువా రదృష్టహీనులు గారే?

గోపా—అందులకు సందేహమా? ప్రాణేశ్వరీ! చూడు చూడు:—

గీ. కాలకరివరదుఁడు వేయుగాఢతిమిర
చక్రనక్రవిచ్ఛేదకచక్ర మనఁగ
నరుణబింబంబు గగనంబునందుఁ దోఁచె
నలిని ముద మంద భువనంబు దెలివి నొంద.

ఆరయ నరుణకిరణాచ్ఛాదిత మయి ప్రపంచము బంగారు మెఱుంగుఁబూతం బొంగారినట్లు తోఁచెడిని.

మాన—(నలుదెసలు పరికించి) ప్రాణేశ్వరా! ఇచ్చటి కనతిదూరంబున నొకపట్టణంబు గనం బడు చున్నది. దాని పే రేమి? ఇది యేదేశము? ఇక్కడికి మన దేశ మింక నెంతదూరముండును?

గోపా—ఆకనఁ బడునది కనకపురి యను నొక సామాన్య పత్తనము. ఈయది ద్రావిడదేశము. ఎంతదూరము వచ్చితి మో యించు మించు గా మ అంతదూరము మన మేగ వలసి యుండును.

మాన—మనదేశమున కిది యా మార్గము ?

గోపా—ఇది యు నొకటి.

మాన—ప్రాణేశ్వరా! అదె, మంచినీరు గలయొకసెల యేఱు. మన మక్కడి కేగి కాల్యకార్యంబులం దీర్చు కొని కనకపురికిం జని యొకబసఁ జూచుకొని భోజ నాదులం గావింతము.

గోపా—పట్టణంబులందు వెస న్బస దొరకుట దుర్ల భంబు. ప్రాణేశ్వరీ! మనమిపుడు కనకపురికిం జనుదు మేని, నిష్కారణము గా మనభోజనసమయ మతిక్ర మించును. కాఁ బట్టి మన మాసెలయేటిగట్టున దట్ట మగుకొమ్మలతో నొప్పుచున్న మఱ్ఱిచెట్టుక్రింద విడిసి భోజనానంతరము కొంతతడవు విశ్రమించి సాయం సమయమునం బురిం జేరుదము.

మాన—మనయొద్ద భోజనపదార్థము లెవ్వి యు ను లేవు.

గోపా—ప్రాణేశ్వరీ! నీవు మజ్జనముం గావించునంతలో నేను గనకపురి కేగి సమస్తపదార్థములం గొని తెచ్చె దను. నీవు వంట ముగించునప్పటికి నాస్నానాది కృత్య ములు నెఱవేఱును.

మాన—ప్రాణేశ్వరా! మిమ్ము విడిచి, నేనొక్కతె నిక్కడ నుండఁజాలను.

గోపా—రాజపుత్త్రీ! భీతిల్లకుము. నేనొక్కగడియలో నే కదా మరలి వత్తును.

మాన—నే భయంపడుదానఁ గాను. "నిర్జనప్రదేశమున రమణి యేకాకిని గా నుండరా" దని నావిన్నపము.

గోపా—నీడెందంబునం దట్టి సందియంబు నొందకుము. ఈ సుంతసేపులో నే మగుదు? ప్రాణేశ్వరీ! నా హాయము గడు బడలియుండుట న్నీదానిం గొని చనియెదను.

మాన—ప్రాణేశ్వరా! నే విన్నవించుదానం గాని శాసించు దానం గాను.

గోపా—ప్రాణేశ్వరీ! లెమ్ము ముందు గా మన మావట విటపికడకు వెళ్లుదము.

(అని యిద్దఱు నిష్క్రమింతురు.)

దృశ్యము—శంకరగుప్తునికూటము.

[శంకరగుప్తుఁడు గూర్చుండి ప్రవేశించును.]

శంక—(తనలో) నేను గావలసినంతకంటె నెక్కుడుధనమును సంపాదించితిని. నాపాటిధనవంతుం డీపురంబున మఱియొకండు లేఁడు. కావున నీపురజను లందఱును నాకు వశ్యులు. ఆహా! ధనప్రభావము నే మని కొనియాడఁ గలను?

ఉ. వి॰త్తము సర్వసాధకము,
విత్తము సంతతవాంఛనీయమ్ముఁ,
విత్తము రాజపూజితము,
విత్తము మానవవశ్యబీజమ్ముఁ,
విత్తము ముఖ్యదైవతము,
విత్తము శక్తిముదాయశోదమ్ముఁ,
విత్తము లేనివారు పృథి
విన్మని యుండి యు లేనివారె కా!

ఇట్టిధనము గలనాకు నంత గా విద్య లే కున్నం గొఱంత లేదు. నా కున్న నైపుణ్యమె చాలును.

గీ. ధనము లేనిమానవులు విత్తంబుకంటె
విద్దె ఘన మైన దనియొద రద్ది కల్ల;

"కోటివిద్యలు నేర్పుట కూటికొఱకే"
యనెడుసామెత జగతిఁ బ్రఖ్యాతము గద!

అదియుం గాక, యారయ నేరీతి నైనం బూరుషుం డీలోకంబునం బొందం గోరునవి కాంతాకనకము లె. కాఁ బట్టి యె మతిమంతు లిట్లు నుడివిరి:—

క. సారంబు లేనియీసం
సారమున సతీధనము లె సారము లగుటం
బూరుషుఁడు వాని కై తన
గారాబపుటుసురు నేని కానుక యొసఁగున్.

ప్రాణాధికము లయినభామాభర్మంబులలో భామ యె యధికమయినది. ఏల యన:—

క. వనితకొఱకె ధనసంపా
దనమును వ్యయమును జనుండు దమిఁ జేయుటచే
వనితావిత్తంబులలో
వనిత యె యీలోకమందు వాసిం గనెడున్.

నిక్కువము గా నెంతయెక్కువ విత్త మున్న ను మక్కువ గల చక్కనిచాన యొక్క తె నాపక్క లేమి న్నా కొక్కిం తేని హాయి లేదు. సుందరమంద యానం బొందనివాఁడు రా జైన నేమి? రెడ్డియైన

నేమి ? ధనవంతుఁ డైన నేమి ? దరిద్రుఁ డైన నేమి ? పండితుం డైన నేమి ? పామరుం డైన నేమి ? వానికి సుఖము మాత్రము సున్న. సౌఖ్యము లేక బ్రతుకుటకంటెఁ జచ్చుట యె లెస్స. కావున నాస్వ మ్మంత యు వ మ్మయిన నగుం గాక ! నే నొక్కచక్కనిచక్కెర బొమ్మను సంపాదించి సుఖంచెదను. ఎట్లు సంపాదింప నగును ?

(అని యాలోచించు చుండును.)

ముద్దుసామి—[ప్రవేశించి] అయ్యా ! చక్కనివాఁ డొక్కఁడు గుఱ్ఱము నెక్కి వచ్చి మనగుమ్మముదగ్గఱ వేచి యున్నవాఁడు.

శంక—ముద్దుసామీ ! మనసాలయం దతనిగుఱ్ఱము నుంచి, యాతనిని లోనికిం బంపుము.

ముద్దు—చిత్తము. (అని నిష్క్రమించును.)

గోపా—[ప్రవేశించును.]

శంక—(లేచి) అయ్యా ! వందనము. (పీఠముం జూపించి) ఈపీఠమున వసియింపుఁడు.

గోపా—(ప్రతివందన మాచరించి కూర్చుండును.)

శంక——(కూర్చుండి) అయ్యా! మీది యేదేశము? మీ నామము?

గోపా——నేను గళింగదేశపుయువరాజును నన్ను గోపాలవర్మ యందురు. మీ నామధేయము?

శంక——నేను శంకరగుప్తుఁడను. మీ రేకాకి గా నిటకు రాఁ గతం బేమి?

గోపా——మంచిగుణములు గలవిరిఁబోఁడి నొక తెను సంపాదింప నెంచి నే ననేక దేశములు దిరిగి తిరిగి వేసారి యెట్టకేలకు కర్ణాటకదేశముం జేరి తద్రాజపుత్త్రిని మానవతీనామ్నిని జూచి మోహితుండ నై వివాహంబుఁ జేసికొని యామెను వెంటం గొని నిజదేశంబున కేగుచు నిప్పట్టణపుదక్షిణదిక్కున నున్న సెలయేటిగట్టున విడిసి కొన్నివస్తువులు గొన నిటకు వచ్చితిని. నేను వేగముగా నేగవలెను. నృపనందన యేకాకిని గా నున్నది.

శంక——నే నన్నివస్తువుల నొక్కనిముసములో నిచ్చెదను నాకంటె గొప్పవర్తకుం డిప్పురంబున మఱియొకండు లేఁడు. అయ్యా! మీరు వధూవరులు దప్ప, మఱెవ్వరు ను రా లే దా?

గోపా—ఇపుడు మావెంట మ తెవరు ను రా లేదు.

శంక—(తనలో) ఈతనిపలుకులవలన నితనివనిత గుణ వతి యు రూపవతి యు నని తెలియు చున్నది కదా. వెతకం బోయినలత పాదమునకుఁ జుట్టుకొనినట్లు నా కీమె తటస్థించెను. ఈమెను విడువ రాదు; ఎట్లయిన ను దక్కించుకొనవలెను. (కొంచె మాలోచించి) సరి. ఇట్లు చేసెదను. (ప్రకాశము గా) అయ్యా! మీరు క్షత్రియులరు. కనుక వెంట నెవరిం గొనక యె పయ నము సేయ సాహసించితిరి.

గోపా—ఇ దొకసాహసకృత్య మా?

శంక—అయ్యా? మీచిటికెనవ్రేలియుంగరము నొకసారి చూడనిండు.

గోపా—(ఉంగరమును దీసి యిచ్చును.)

శంక—(చేత నుంచుకొని చూచుచు) ఇది మిక్కిలి చక్క గాఁ జేయఁబడినది. దీనిం జూడం జూడ నిట్టి దానిం జేయించుకొన నాకుఁ గోరిక గలుగుచున్నది. ఇక్కడ కించుకదూరంబున మంచిపనివాఁ డొకఁడు గలఁడు. అయ్యా! సెలవిచ్చెద రా? వానికిం జూపింప దీనిం బంపించి, మరల నిప్పు డె తెప్పించెదను.

గోపా—విలంబ మగు నే మో ?

శంక—మీరు సంశయింప నక్కఱ లేదు. మీకుం గా వలసి యున్నవస్తువులను నేను సమకూర్చు నంతలో నె యీ యుంగరము వచ్చును. (గుమ్మము వంక గని) ముద్దుసామీ! ముద్దుసామీ!

ముద్దు—[ప్రవేశించి] అయ్యా! ఏమి సెలవు ?

శంక—(లేచి, వానితో జనాంతికము గా) ఓయీ! నీ వొక్క పనిని మిక్కిలి నేర్పుతో నొనర్ప వలెను. దానిం జేయ నీ వె సమర్థుండవు.

ముద్దు—(జనాంతికము గా) తప్ప కుండఁ జేసెదను. సెల విండు.

శంక—(ఉంగరమును వానిచేతి కిచ్చి) దీనిం గొని నీవు వేగ నేగి యల్ల సెలయేటి గట్టున నున్న రాచకన్నె కుం జూపించి యిట్లు పలుకుము:—"అమ్మా! వస్తువులం గొనఁ బోయిన నీమగండు గుఱ్ఱముమీఁదినుండి నేలం బడుటవలనఁ గాలు విఱిగి నెగులం బొగులు చుండఁ గా నే నాతని నొకయింటం బరుండం జేసి నాచేతనయిన యుపచారములను సల్పితిని. ఆతం డీయుంగరంబు నానవాలు గాఁ జూపించి నిన్నుం గొని రా నన్నుం